

మన్సూరాబాద్ వీకర్‌సెక్షన్‌కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక సమన్వయ కమిటీ నాయకులు తూర్పాటి చిరంజీవి, ఆడాల రమేశ్, జోగురాములు తదితరులు



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మన్సూరాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కొసనం వెంకట్‌రెడ్డి

# బీఆర్‌ఎస్ పార్టీకే.. దళితుల మద్దతు

మన్సూరాబాద్, అక్టోబర్ 17: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక సమన్వయ కమిటీ నాయకులు తూర్పాటి చిరంజీవి, ఆడాల రమేశ్, జోగురాములు తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా ఎస్సీ ఉపకులాల ఐక్య వేదిక సమన్వయ కమిటీ నాయకుడు చెంగల్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ పరిధి వీకర్‌సెక్షన్‌కాలనీలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి వారు హాజరై ప్రసంగించారు. ఎమ్మెల్యేకు మద్దతుగా కాలనీలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నిరుపేదలైన దళితులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు వలన ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి లభించిందని తెలిపారు. నగర నడిబొడ్డున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దళితుల ఆత్మగౌరవాన్ని పెంపొందించారని తెలిపారు. కొత్తగా నిర్మించిన సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో నామకరణం చేసి దళితుల పట్ల తనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో దళితులందరూ బీఆర్‌ఎస్ పార్టీకే మద్దతు తెలిపి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుద్రాల స్వామి, మల్లెపాక యాదగిరి, పార్శపు శ్రీధర్, రాజేందర్, రాసమల్ల శ్రీనివాస్, బాలాజీ గైక్వాడ్, ఏర్పుల యాదయ్య, యంజాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం..**

బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా హయత్‌నగర్ పరిధి బాలాజీనగర్, శ్రీరామ్‌నగర్, ఎల్లారెడ్డికాలనీల్లో మంగళవారం డివిజన్ బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు కొసనం వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పదేండ్ల కాలంలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ చేపడుతున్న ప్రచారానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందని తెలిపారు. ఎల్బీనగర్ అభివృద్ధే లక్ష్యంగా పని చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజలు వాగ్దానం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కవిత, తేజస్విని, స్వాతిరెడ్డి, పద్మ, మాలతి, శైలజ, రాధిక, సుస్మిత, పారిజాత, నర్మదా, లీలా, కల్పజా, సాయికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా మన్యుసూక్త హోమం



వనస్థలిపురం, అక్టోబర్ 17: సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం నిర్వహించిన మన్యుసూక్త హోమం కన్నుల పండువగా జరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సుప్రభాత సేవ, తిరువారాధన, సువర్ణ పుష్పార్చన, ఉత్సవ మూర్తులకు అభిశేకం, సింహవాహనంపై తిరువీధి ఉత్సవం నిర్వహించారు. అనంతరం అష్టదళపాద పద్మార్చన, శ్రీవారి కల్యాణ మహోత్సవం జరిగింది. సాయంత్రం యాగశాలలో మూలమంత్ర హోమములు, తిరువీధి ఉత్సవం, పాదుకా పట్టాభిషేకం ప్రవచనాలు జరిగాయి.


IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DIST AT : CHEVELLA

O.S.No. 107 of 2020

**Between:**

Mohd Gouse ...Plaintiff

AND

Mohd Maqbol and others ...Defendants

To

1. **Mohd. Maqbol (Def No. 1)** S/o. Shaik Maran Sab, Aged about 65 years, Occ: Business, R/o. H.No. 13-4-103/3, Tabachaboula, Hyderabad-500 002.
2. **Godugu Venkataiah (Def No. 3)** S/o. Mallaiah, Aged about 55 years, Occ: Business, R/o. Kethiratipally Village, Moinabad Mandal, R.R. District-501 504.
3. **Smt. Gagum Bhagya Latha (Def No. 4)** W/o. Jangum Rushander, Aged about 44 years, Occ: Housewife, R/o. H.No. 8-5-283/37, Road No. 1, Madhava Nagar Colony, Saroornagar, Karmanghat, Vaishali Nagar, Ranga Reddy District.
4. **Sri Jangum Lohit (Def No. 5)** S/o. Jangum Rushander, Aged about 27 years, Occ: Business, R/o. H.No. 8-2-283/37, Road No. 1, Madhava Nagar Colony, Saroornagar Mandal, Karmanghat, Vaishali Nagar, R.R. District-500 079.

Please take Summons in the above case as the plaintiff has filed a suit for declaration of Sale deed bearing document No. 519/1996, Dtd. 21-03-1996 and Sale deed No. 5631/1986, Dtd. 29-04-1986 and to declare the registered Sale deed bearing document No. 2110/1997, Dtd. 31-12-1997 and bearing document No. 15594/2018, Dtd. 08-10-2018 as null and void and not binding on the plaintiff in respect of the suit schedule property against you and others before the Hon'ble Junior Civil Judge, R.R. Dist at Chevella and the same is coming up for your appearance, for which the plaintiff has deposited the process in several times against you in the above case, but where as you are intentionally and deliberately avoided to receive the summons in the above case, as such in view of the same the said Hon'ble Court pleased to order summons in the paper publication by way of substituting service of summons against you in this paper publication and posted the matter for your appearance on **07-11-2023 at 10.30 AM,** either in persons or through counsels on the said Date, place and time, failing which the matter will be decided accordingly.

// By Order of the Court //

**M/S. S. BHASKER REDDY,** Advocate

H.No. 3-5-1089/1H, Metro Pillar 1155, Narayanaguda, Hyd-29,

**Cell No. 98480 60997.**




మోహన్‌నగర్ చిత్తారమ్మ దేవాలయంలో అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు



దిల్‌సుఖ్‌నగర్ షిర్డీసాయిబాబా దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకున్న చైర్మన్ గుండ మల్లయ్య తదితరులు



సీతారాంపురం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్

# ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ఎల్బీనగర్, అక్టోబర్ 17: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఎల్బీనగర్ నియోజక వర్గం వ్యాప్తంగా దేవాలయాలతో పాటు అమ్మవారి మండపాల్లో మూడో రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. నాగోలు చండీ శాక్తా మండల్ ఆధ్వర్యంలో మహంకాళి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద చతుష్టోపచార పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కోటా బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో తొమ్మిది మంది మహిళలతో నవా వరణ ఆది దేవతా ప్రత్యక్ష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల్ ప్రతినిధులు కందికంటి కన్నా గౌడ్, బొడ్డుపల్లి సురేశ్, దండు ప్రదీప్‌కుమార్, రావుల రాజు గౌడ్, బాబు, సత్య నారాయణ, మెండు వెంకట్‌రెడ్డి, వర్కాల బాల్‌రాజు, జగన్ నేత, నాళ్ల ఉమా మహేశ్వర్ గుప్తా, వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిత్యం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ చేశారు. అదే విధంగా దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో అమ్మవారికి నవరాత్రి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండా మల్లయ్య గుప్తా దంపతులు పాల్గొన్నారు. మోహన్‌నగర్ చిత్తారమ్మ దేవాలయంలో మూడో రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు.



మోహన్‌నగర్ చిత్తారమ్మ దేవాలయంలో అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు



బాల త్రిపురాసుందరి దేవి అలంకారంలో మహా సరస్వతి అమ్మవారు



శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గాదేవి దేవాలయంలో అన్నపూర్ణా దేవిగా అమ్మవారు

### త్రిశక్తి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు

వనస్థలిపురం, అక్టోబర్ 17: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ హరిహరపురం కాలనీలోని త్రిశక్తి అమ్మవార్ల దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. మూడో రోజు మంగళవారం దుర్గాదేవి స్కంద మాతగా, మహా సరస్వతి దేవి, బాల త్రిపురాసుందరి దేవిగా, మహాలక్ష్మి, సామ్రాజ్యలక్ష్మి దేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ డి.విజయభాస్కర్, మేనేజింగ్ ట్రస్టీ ఎన్.నారాయణరెడ్డి, కె.రవీందర్‌కుమార్, రజిత, ఈశ్వరరావు రాయుడు, స్వతంత్ర్యరెడ్డి, రవీంద్రారెడ్డి, సీతా రామయ్య, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం

హయత్‌నగర్, అక్టోబర్ 17: కనకదుర్గ అమ్మవారి నవరాత్రుల సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సీతారాంపురం కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన దుర్గమాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా బీఆర్‌ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ విచ్చేసి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు డ్యాగల రాకేశ్ కుమార్, నాయకులు ఇంద్రకరణ్‌రెడ్డి, పారంద రమేశ్, సుధాకిశోర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

మిని RACPC- వికారాబాద్ 1వ అంతస్తు, ప్లాట్ నం. 75 & 76, ENR కాంప్లెక్స్, మెయిన్ రోడ్, సన్ సిటీ బస్టాప్, బండ్లగూడ, హైదరాబాద్-500091

A/C No. HL:40869145123 తేది: 13-10-2023

**స్వాధీనతా ప్రకటన**

రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత **1. శ్రీ దినేష్ తూటుపల్లి, తండ్రి శ్రీ టి. రామ్ మోహన్,** 17-1-388/45, లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, కరూర్ వైశ్యా బ్యాంక్ ATM ఎదురుగా, హైదరాబాద్-500001. **హామీదారు: శ్రీ సాయి సందీప్ తూటుపల్లి, తండ్రి శ్రీ టి. రామ్‌మోహన్,** ఇం.నం. 27-4-415, ప్లాట్ నం. 602, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524001. **ఆస్తి చిరునామా: శ్రీ దినేష్ తూటుపల్లి, తండ్రి శ్రీ టి. రామ్ మోహన్,** ప్లాట్ నం. 32, అశోక్ రెడ్డి నగర్, MVSR ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా, నాదర్‌గుల్ గ్రామం, బడంగ్‌పేట్, హైదరాబాద్-501510 వారికి **తేది: 18.03.2023 గల డిమాండ్ నోటీసును** జారీచేసి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **18.03.2023** నాటికి **రూ. 43,12,703/- (నలభై మూడు లక్షల పన్నెండు వేల ఏడు వందల మూడు రూపాయలు మాత్రమే)** మరియు 19.03.2023 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలను తిరిగి చెల్లించాల్సిందిగా వారిని కోరడం జరిగింది.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సదరు రూల్స్ యొక్క రూల్ 8 మరియు 9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **13 అక్టోబర్ 2023న** స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించు ఏదేని లావాదేవీ **రూ. 43,12,703/- (నలభై మూడు లక్షల పన్నెండు వేల ఏడు వందల మూడు రూపాయలు మాత్రమే)** మరియు 19.03.2023నుండి దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలు మొ॥ కలిపి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీతను / హామీదారుని మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరణ :**

శ్రీ దినేష్ తూటుపల్లి, తండ్రి శ్రీ టి.రామ్ మోహన్ పేరునగల సబ్-రిజిస్ట్రార్ చంపాపేట్ వద్ద రిజిస్ట్రేషన్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మండలం, నాదర్‌గుల్ గ్రామం, అశోక్ రెడ్డి కాలనీ వద్దగల సర్వే నం. 735లో RCC రూఫ్‌తో 750.46 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ప్లాట్ నం.32 ఉత్తర భాగం, విస్తీర్ణం 77 చ.గజాలు మరియు ప్లాట్ నం. 33 భాగం, విస్తీర్ణం 42.44 చ.గజాలు, మొత్తం విస్తీర్ణం 119.5 చ.గజాలపై సెమీ-ఫినిష్డ్ ఇల్లు యావత్తూ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 33 భాగం, **దక్షిణం:** ప్లాట్ నం. 32 దక్షిణ భాగం, **తూర్పు:** ప్లాట్ నం. 24,25 & 26, **పడమర:** 30' వెడల్పు రోడ్.

**తేది: 13.10.2023** సం/-

**ప్రదేశం: హైదరాబాద్** **అధీకృత అధికారి**